

హోమ్ మంత్రి మహమూద్‌అలీతో ముస్లిం నాయకులు

## హోం మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

ములుగు, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ) : ములుగు జిల్లా కేంద్రానికి చెందిన 50 మంది ముస్లిం నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లో హోం మంత్రి మహమూద్‌అలీ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ప్రగతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకుడు యాకూబ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ చేపడుతున్న సంక్షేమ పథకాలతో పాటు ములుగు జిల్లాలో చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులమై మండల కోఆప్షన్ మెంబర్ యూనస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అబ్బ గోపాల్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, మాడుగుల రమేశ్ ఆధ్వర్యంలో మంత్రి సమక్షంలో చేరినట్లు వివరించారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో ఇమ్రాన్, షుఖుర్, ఇలియాస్, మాలిక్, వసీమ్, నయీమ్, పాషా, తాల్వా, అబ్దుల్ ఖదీర్, జమీర్, రియాజ్, ఇంతియాజ్, గౌష్, ఎజాస్, మన్సూర్, ఉమర్, రఫీక్, వాహిర్, అఫ్రిది, సమీర్, జాఫర్, మునిమ్‌ఖాన్ తదితరులున్నారు.

### నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణలో

# మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

- **కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకుడు సవిన్ బన్సల్**

ములుగు టౌన్, నవంబర్17 : పోలింగ్ రోజున స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఓటింగ్ జరుగడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని ములుగు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకుడు సవిన్ బన్సల్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన మైక్రో అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, రిటర్నింగ్ అధికారి అంకిత్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్లకు కేటాయించిన పోలింగ్ కేంద్రంలోని ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని, వారి విధులను నిర్వర్తిస్తూనే పోలింగ్ టీంతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. అవసరమైన మేరకు మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ టీంకు తగు సూచనలు చేయవచ్చన్నారు. పోలింగ్ ప్రారంభం నుంచి ముగిసే వరకు జరిగిన సంఘటనలన్నింటినీ ఎప్పటికప్పుడు తెలియజేయాలని, ఓటరు తన ఓటు ఎవరికి వేశారనే రహస్యాన్ని బయటపెట్టకుండా చూడాలని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మైక్రోఅబ్జర్వర్లు పోలింగ్ కేంద్రానికి కళ్లు, చెవుల వంటి వారని, గతంలో జరిగిన ఎన్నికల్లో హింసాత్మక ఘటనలు, బెదిరింపులకు పాల్పడడం, నిర్దిష్ట అభ్యర్థికి అనుకూలంగా అసాధారణంగా అధిక ఓటింగ్ జరగడం మొదలైన వాటి ఆధారంగా క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాల వద్ద మైక్రో అబ్జర్వర్లు వెబ్ కాస్టింగ్, వీడియోగ్రఫీ, స్టిల్ ఫొటోగ్రఫీ మొదలైన వాటిపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. సమావేశంలో ములుగు తహసీల్దార్ విజయ భాస్కర్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది, మైక్రోఅబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్నికల సాధారణ పరిశీలకుడు సవిన్ బన్సల్, పక్కన కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఆర్వో అంకిత్



ఏటూరునాగారం : ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



వెంకటాపూర్ : మ్యానిఫెస్టోను వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# నాగజ్యోతి కోసం ముమ్మర ప్రచారం

- **ఇంటింటికీ తిరుగుతూ ఓట్ల అభ్యర్థన**
- **భారీ మెజార్టీతో గెలిపించాలని వినతి**

ఏటూరునాగారం, నవంబర్ 17 : మండల కేంద్రంలోని ఐదు, 15వ వార్డులతో పాటు ఎక్కెల గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని గెలిపించాలని కోరుతూ నాయకులు, ప్రజాప్రతినిధులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు ప్రజల ముంగిట్లోనే ఉన్నాయన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించినట్లు మండలాధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్ తెలిపారు. మభ్యపెట్టి ఓట్లు వేయించుకునేందుకు వచ్చే వారిని నమ్మొద్దని కోరారు. కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీపీ అంతటి విజయ, నాయకులు సర్దార్‌పాషా, తుమ్మ మల్లారెడ్డి, సప్పిడి రాంనర్సయ్య, అంతటి నాగరాజు, ఎండీ సలీం, కుమ్మరి చంద్రబాబు, ఈసం స్వరూప, కొండాయి చిన్ని, సాగర్, ముంజ రాజేందర్, ఇజాజ్, విజయ్, సారయ్య, అబిద్ తదితరులు పాల్గొన్నారు.

### వెంకటాపూర్‌లో..

వెంకటాపూర్ : మండలంలో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం ముమ్మరంగా కొనసాగుతున్నది. శుక్రవారం వెంకటాపూర్‌లో సర్పంచ్ మెడబోయిన్ అశోక్, ఎంపీటీసీ పోశాల అనితావీరమల్లు, మాజీ మండల అధ్యక్షుడు కూరెళ్ల రామాచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలు రాబోయే 13 రోజులు సైనికుల్లా పని చేసి బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. గడపగడపకూ వెళ్లి మ్యానిఫెస్టోను, సంక్షేమ పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేయించాలన్నారు. ప్రచారాల్లో గ్రామ కమిటీల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, 100 ఓట్ల, బూత్ ఇన్‌చార్జిలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మంగపేటలో..

మంగపేట : మండలంలోని 25 పంచాయతీల్లో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు శుక్రవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. క్లస్టర్ ఇన్‌చార్జిలు వార్డుల వారీగా ఇంటింటికీ తిరుగుతూ మ్యానిఫెస్టోను వివరించారు. ములుగు బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ రమేశ్, వైకుంఠం, నరేందర్, రాజుయాదవ్, నర్రా శ్రీధర్, సుంకోజు ప్రశాంత్, మూగల రమేశ్, రామకృష్ణ, జాడి కృష్ణ, గుడివాడ శ్రీహరి పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిక

గోవిందరావుపేట : మండలంలోని పస్రాకు చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకుడు, పస్రా గ్రామ వర్తక సంఘం అధ్యక్షుడు బూర నరేందర్‌గౌడ్, సీనియర్ నాయకుడు కడియాల నరేందర్ శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఇటీవల బీఆర్ఎస్‌లో చేరిన ఉప్పుతల కోటి, బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి భర్త జగదీశ్ సమక్షంలో చేరగా గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మరికొంత మంది ముఖ్య నాయకులతో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో చేరనున్నట్లు నరేందర్ గౌడ్ తెలిపారు.

### రామప్పను సందర్శించిన

## ఎన్నికల పరిశీలకులు

వెంకటాపూర్, నవంబర్ 17 : మండలంలోని రామప్ప దేవాలయాన్ని శుక్రవారం జిల్లా ఎన్నికల పరిశీలకులు గోపాలకృష్ణ, రాకేశ్ కుమార్ నాగి, ముజీబ్, ఆస్ట్రేలియాకు చెందిన కెర్రీ దంపతులు, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న 40 మంది వివిధ రాష్ట్రాల అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ ద్వారా తెలుసుకొని మాట్లాడుతూ రామప్ప శిల్పకళ అద్భుతంగా ఉందన్నారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించారు. వారి వెంట పోలీసు, టూరిజం, దేవాదాయ, పురావస్తు శాఖల సిబ్బంది ఉన్నారు.



పూజలు చేస్తున్న ఎన్నికల పరిశీలకులు

## పోలింగ్ రోజు దివ్యాంగులకు ప్రత్యేక వాహనాలు

మంగపేట, నవంబర్ 17 : ఈనెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో దివ్యాంగులు ఇబ్బందులు పడకుండా, వారికి ఇంటి నుంచి పోలింగ్ కేంద్రం వరకు ప్రత్యేక వాహనాలు సమకూర్చుతున్నట్లు డీఆర్‌డీవో నాగపద్మజ తెలిపారు. మండలంలోని కమలాపురం గ్రామ పంచాయతీలో శుక్రవారం సాయంత్రం దివ్యాంగ ఓటర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ ప్రత్యేక వాహనాలను దివ్యాంగులు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత, ఎంపీడీవో శ్రీధర్, ఏపీఎం అప్పారావు, సీసీలు మల్లీశ్వరి, తార, బీఎల్‌వోలు పాల్గొన్నారు.



మంగపేట : బోరునర్సాపురంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గోవిందరావుపేట : నరేందర్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు




మాట్లాడుతున్న డీఆర్‌డీవో నాగపద్మజ